


# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 14 ఏప్రిల్ 2024






## తిరుమల పవిత్రతను వైసీపీ మంటగలిపేసింది

* టి.టి.డి. నిధులను సైతం మళ్లించే కుట్రలకు తెర తీశారు
* తులసివనం లాంటి తిరుపతిని గంజాయి వనం చేసేశారు
* తిరుపతి నియోజకవర్గంలో వైసీపీ ముఠాలు చేస్తున్న అరాచకాలను అడ్డుకోగలిగేది కూటమి మాత్రమే
* మూడు పార్టీలూ కలసి ఎన్నికల్లో వ్యూహాత్మకంగా పని చేయాలి
* బీజేపీ నాయకులతో భేటీలో జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్

శతఘ్ని న్యూస్: తిరుమల క్షేత్రానికి ఉన్న పవిత్రతను వైసీపీ ప్రభుత్వం, వారు ఏరికోరి నియమించుకున్న అధికారులు మంటగలిపేసిన తీరు శ్రీవారి భక్తులను మనోవేదనకు గురి చేసిందని... కూటమి ప్రభుత్వంలో కచ్చితంగా ధర్మ పరిరక్షణకు నడుం బిగించాల్సిన అవసరం ఉందని జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ గారు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను సైతం అడ్డగోలుగా వాడుకొనే కుట్రలకు వైసీపీ నాయకులు తెర తీసిన విషయంపై సమగ్ర సమాచారం పార్టీ దగ్గర ఉందన్నారు. శనివారం ఉదయం తిరుపతిలో భారతీయ జనతా పార్టీ నాయకులు శ్రీ పవన్ కల్యాణ్ గారితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సార్వత్రిక ఎన్నికల్లో కూటమి పార్టీలు అనుసరించాల్సిన వ్యూహాల గురించి, తిరుపతి అసెంబ్లీ, లోక్ సభ నియోజకవర్గాల్లో ఉన్న ప్రజా సమస్యలపై చర్చించారు. పలువురు తెలుగుదేశం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. జనసేన పార్టీ శ్రేణులు, నాయకులకు దిశానిర్దేశం చేశారు.

*** దొంగ ఓట్లు విషయంలో అప్రమత్తంగా ఉండాలి**

బీజేపీ నాయకుల సమావేశంలో తిరుపతి నియోజకవర్గంలో ఉన్న దొంగ ఓట్లు, ఒకే వ్యక్తి పేరుపై మూడునాలుగు ఓట్లు ఉండటంపై ప్రత్యేక ప్రస్తావన వచ్చింది. తిరుపతి లోక్ సభ ఎన్నికల్లో వైసీపీ చేసిన అక్రమాలు, దౌర్జన్యాలను ఈసారి సార్వత్రిక ఎన్నికల్లోనూ చేస్తుందని... దాన్ని మూడు పార్టీలూ సమర్థంగా ఎదుర్కోవడంపై చర్చించారు. ఇప్పటికే వేలకొద్దీ బోగస్ ఓట్లు తిరుపతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఉన్నాయనీ వాటిపై ఎన్నికల కమిషన్ దృష్టికి బీజేపీ, జనసేన పార్టీలు తీసుకువెళ్ళాయని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కల్యాణ్ గారు మాట్లాడుతూ "శ్రీ చంద్రబాబు నాయుడు గారు, బీజేపీ జాతీయ నాయకులు శ్రీ అరుణ్ సింగ్ గారు, శ్రీ సిద్ధార్థ్ నాథ్ సింగ్ గారు, రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి పురందేశ్వరి గారితో నిర్వహించిన చర్చల్లో బోగస్, దొంగ ఓట్లుపై చర్చ జరిగింది. దీనిపై కచ్చితంగా కేంద్ర ఎన్నికల సంఘం దృష్టికి కూడా తీసుకువెళ్లాలని నిర్ణయం తీసుకున్నాము. అదే విధంగా బూత్ స్థాయిలో కూడా మూడు పార్టీల నాయకులు అప్రమత్తంగా వ్యవహరించి దొంగ ఓట్లను అడ్డుకోవడం అత్యవసరం. ఈ విషయంలో మూడు పార్టీలు ప్రణాళికాబద్ధంగా, సమన్వయంతో పని చేయాలి. దీనిపై జనసేన నాయకులు, కార్యకర్తలకు మేము ప్రత్యేకంగా దిశానిర్దేశం చేస్తాము. అదే విధంగా ఎలక్షనీరింగ్ విషయంలో లీగల్ టీమ్స్ ను కూడా సన్నద్ధం చేసుకోవలసిన అవసరం ఉంది. మూడు పార్టీల న్యాయవాదుల బృందాలు కలవాలి" అన్నారు.


*** ప్రజలకు భరోసా ఇద్దాము**



తిరుపతి ప్రజలు వైసీపీ అరాచకాలతో ఎంతగా ఇబ్బందులు పడుతున్నారో బీజేపీ నాయకులు తెలిపారు. ఎన్నికలు శాంతియుత వాతావరణంలో, పకడ్బందీగా జరగాలని ప్రజలు కోరుకొంటున్నారని చెప్పారు. తిరుపతిలో గంజాయి ముఠాలు పేట్రేగిపోతున్నాయి అని బీజేపీ అధికార ప్రతినిధి శ్రీ భానుప్రకాశ్ రెడ్డి ఈ సందర్భంగా ప్రస్తావించారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు మాట్లాడుతూ "తులసి వనం లాంటి తిరుపతిని గంజాయి వనం చేసేసిన వైసీపీని సాగనంపాల్సిన సమయం వచ్చేసింది. ఇదే పరిస్థితి రాష్ట్రం అంతటా ఉంది. వైసీపీ అరాచకాలకు, అవినీతికి, గూండాయిజానికీ ప్రతి వర్గం నలిగిపోయింది. రైతులు, చిరు వ్యాపారులు, ఉద్యోగులు, పెన్షనర్లు, వృద్ధులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ... ఇలా ప్రతి వర్గం వైసీపీ వల్ల బాధలు పడుతోంది. పారిశ్రామికవేత్తలు, వాణిజ్యవేత్తలు బెంబేలెత్తిపోయారు. రాబోయేది కూటమి ప్రభుత్వమే. ఈ ఎన్నికల్లో వైసీపీని బలంగా ఎదుర్కోగలిగేది కూటమి పార్టీలే అని ప్రజల్లో విశ్వాసం పెరుగుతోంది. కచ్చితంగా మూడు పార్టీలవాళ్లం కలసికట్టుగా పనిచేద్దాము. ఎప్పటికప్పుడు ఉన్నతస్థాయిలో నాయకులే కాకుండా నియోజకవర్గాల నాయకులు రివ్యూ మీటింగ్స్ చేసుకోవడం, సమన్వయ సమావేశాలు నిర్వహించుకోవడం వల్ల మెరుగైన ఫలితాలు వస్తాయ"ని తెలిపారు. భారతీయ జనతాపార్టీ అధికార ప్రతినిధి శ్రీ భానుప్రకాశ్ రెడ్డి, బీజేపీ నాయకులు శ్రీ అజయ్ కుమార్, శ్రీ సామంచి శ్రీనివాసులు, శ్రే ముని సుబ్రహ్మణ్యం, శ్రీ వరప్రసాద్, శ్రీ కె.భాస్కర్, శ్రీ పెనుబాల చంద్ర, శ్రీ జల్లి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

*** జనసేనలో చేరికలు**

తిరుపతి నియోజకవర్గానికి చెందిన వ్యాపారవేత్త శ్రీ పొలకల మల్లికార్జున్ జనసేన పార్టీలో చేరారు. ఆయనకు శ్రీ పవన్ కల్యాణ్ గారు పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. తిరుపతిలో పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని సూచించారు. ధర్మవరం పట్టణానికి చెందిన ఎగ్జిబిటర్ శ్రీ భాస్కర్ పార్టీలో చేరారు. రాయలసీమ జిల్లాలకు చెందిన పలువురు ఈ రోజు జనసేనలో చేరారు. చిత్తూరు లోక్ సభ స్థానం నుంచి కూటమి తరపున పోటీ చేస్తున్న తెలుగుదేశం అభ్యర్థి శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు మర్యాదపూర్వకంగా కలిశారు.




శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 14 ఏప్రిల్ 2024




# దుర్గాడగ్రామ జనసేన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ఆర్ స్వామినాయుడు




శతఘ్ని న్యూస్: గొల్లప్రోలు మండలం, దుర్గాడ గ్రామంలో జరిగిన జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు అధ్యక్షతన ముఖ్యాతిధిగా, అఖిల భారత చిరంజీవి యువత ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్ స్వామినాయుడు ముఖ్యాతిధిగా, అతిథులుగా ఉలవల తాతాజీ జనసేన కౌన్సిలర్ జంగారెడ్డిగూడెం, ఏడిది శ్రీను కౌన్సిలర్ అమలాపురం, ఎం రవీంద్రబాబు అఖిలభారత చిరంజీవి యూత్ ప్రెసిడెంట్ వర్కింగ్, బైరు వెంకన్న గౌడ్, ప్రెసిడెంట్ తెలంగాణ చిరంజీవి యువత, వి రమేష్ నాయుడు స్టేట్ లీగల్ సెల్ జనసేన భీమవరం, ఏడిద బాబి రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి యువత.ఎం సత్యనారాయణ గౌడ్ రంగారెడ్డి జిల్లా, వేణు గోపాలరెడ్డి హైదరాబాద్, ఉమ్మడి సత్తిబాబు గొల్లప్రోలు మండల చిరంజీవి అసోసియేషన్ అధ్యక్షులు, తెలగంశెట్టి వెంకటేశ్వరరావు సీనియర్ నాయకులు జనసేన పార్టీ పిఠాపురం నియోజవర్గం తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అఖిల భారత చిరంజీవి యువత ఫౌండర్ ప్రెసిడెంట్ ఆర్ స్వామినాయుడు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారు సామాజికసేవ దృక్పథంతో జనసేనపార్టీని స్థాపించి అనేక సామాజిక సేవా, రైతు సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. ఈ తరుణంలో పిఠాపురం నియోజవర్గం నుంచి పవన్ కళ్యాణ్ పోటీ చేయుచున్నారు కాబట్టి రాబోయే ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ని ఒక లక్ష ఓట్లు మెజార్టీతో గెలిపించడానికి కార్యాచరణ ప్రతి జనసేన నాయకులు, కార్యకర్తలు, జనసనికులు తయారు చేసుకోని ప్రతి జనసేననాయకులు కార్యకర్తలు, జనసైనికులు పట్టుదలతో ఎన్నికలలో కష్టపడి భారీ మెజార్టీని సాధించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దుర్గాడ గ్రామ జనసేననాయకులు జనసేన కార్యకర్తలు, జనసైనికులు జీలకర్ర కృష్ణ, ఇంటి వీరబాబు, గొల్లపల్లి శివబాబు, గొల్లపల్లి గంగ ఈశ్వరుడు, శాఖ సురేష్, కొప్పన రమేష్, జ్యోతుల గోపి, సఖినాల రాంబాబు, జ్యోతుల ఉమామహేశ్వరరావు, జీలకర్ర బాను, రావుల వెంకన్న, రాసంశెట్టి ఈశ్వరుడు, అయినవిల్లి శ్రీను, వెలుగుల లక్ష్మణ, కందా శ్రీనివాస్, ఇంటి నాగేశ్వరరావు, మేడిబోయిన సత్యనారాయణ, మంతిన గణేష్,ఉమ్మిడి బోడకొండ, కీర్తి చిన్నా, ఆకుల వెంకటస్వామి, నక్కా నవీన్, జ్యోతుల పెదశివ, సాదనాల చంటిరాము, కోలా రమణ, గొల్లపల్లి శ్రీనివాసు, ఉమ్మడి కరణ్, వెలుగుల సతీష్, జీలకర్ర కాపు, జ్యోతుల సీతరాంబాబు, గొల్లపల్లి శివ, నేమాల కన్నయ్య, కొలా యేసు, పోన్నాడ యేసు, నాగబోయిన వీరబాబు, దడాల రాజు, విప్పర్తి శ్రీను మరియు 150 మంది జనసైనికులు, జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

## నకరికల్లులో జనసేన నాయకులు, కార్యకర్తల ఎన్నికల ప్రచారం



శతఘ్ని న్యూస్: సత్తెనపల్లి: జనసేన పార్టీ, భారతీయ జనతా పార్టీ బలపరిచిన సత్తనపల్లి నియోజకవర్ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి, మాజీ మంత్రివర్యులు కన్నా లక్ష్మీనారాయణని అలాగే నరసరావుపేట పార్లమెంట్ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలుని గెలిపించాలని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంచి ఎన్నికల మేనిఫెస్టో గురించి తెలియజేసి ఇద్దరి అభ్యర్థులను తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ.. మన సత్తెనపల్లిలో సాధించుకోవాల్సిన అభివృద్ధి ఎంతో ఉందని, నకరికల్లులో శంకుస్థాపన చేసిన గోదావరి కృష్ణ పెన్నా నదుల అనుసంధానం 6,200 కోట్ల ప్రాజెక్టును అధికారులకు వచ్చిన వెంటనే త్వరితగతిన పూర్తి చేస్తామని, నకరికల్లు మండలంలో ప్రతిపాదనలో ఉన్న చీమల మర్రి తురకపాలెం గిఫ్ట్ ఇరిగేషన్ స్కీం పథకాన్ని పూర్తి చేస్తామని సుమారు 800 ఎకరాలకు సాగునీరు అందించే కార్యక్రమాన్ని వచ్చిన వెంటనే చేస్తామని, ప్రతి మండలంలో ఒక పీఎం శ్రీ స్కూల్ ఏర్పాటు చేసుకుని మన పిల్లలకు మెరుగైన విద్యను అందిస్తామని, నాగార్జునసాగర్ కాలువను ఆధునికరించుకొని గుంటూరు బ్రాంచ్ కెనాల్,అద్దంకి బ్రాంచ్ కెనాల్,మేజరు, మైనర్లను అభివృద్ధి చేసుకొని సాగునీరు తాగునీరు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న జనసేన పార్టీజిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన తోట పవన్ కుమార్



శతఘ్ని న్యూస్: రాజానగరం: సీతానగరం మండలం, మిర్తిపాడు గ్రామంలో కొల్లు నాగ రమణ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతానగరం మండలం, మిర్తిపాడు గ్రామంలో గెడ్డం ప్రశాంత్ గారు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సీతానగరం మండలం కూనవరం గ్రామంలో నందూరి రత్తయ్య అత్తయ్య సూరాబత్తుల నాగరత్నం అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకుని వారిని పలకరించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన – తెలుగుదేశం –బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పాల్గొన్నారు.

## వడమ గ్రామంలో గర్భాన సత్తిబాబుకి ఘన సన్మానం




శతఘ్ని న్యూస్: పాలకొండ: పాలకొండ వడమ గ్రామంలో శుక్రవారం స్థానిక వారాడ గజేంద్రనాయుడు స్వస్థలంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన "గర్భాన సత్తిబాబు"కి జనసైనికులు, వీరమహిళలు ఆధ్వర్యంలో శాలువాతో ఘన సన్మానం చేయడం జరిగింది.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 14 ఏప్రిల్ 2024










## బావిశెట్టి వారి పేటలో ప్రజా సంకల్ప యాత్రలో పాల్గొన్న రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలురు: రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేసిన అరాచక వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని టిడిపి, జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి పేర్కొన్నారు. ప్రజలను రాజకీయంగా చైతన్యవంతులను చేసే లక్ష్యంతో టిడిపి ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా సంకల్పయాత్ర ఏలూరు నియోజకవర్గ వ్యాప్తంగా లక్ష్య సాధన దిశగా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఏలూరు నియోజకవర్గం 2,3వ డివిజన్‌లోని బావి శెట్టి వారి పేటలో నిర్వహించిన సంకల్ప యాత్రలో కార్యక్రమంలో కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీ రెడ్డి అప్పల నాయుడు, మాజీ ఊడ చైర్మెన్ మధ్యాహ్నపు ఈశ్వరి బలరాం పాల్గొన్నారు. వారు డివిజన్‌లోని ఇంటింటికి వెళ్ళి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. కూటమి అధికారంలోనికి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేసి, ఆయా పథకాలపై వారికి అవగాహన వాటిపై భరోసాను కల్పించారు. రానున్న ఎన్నికల్లో కూటమిని ఆశీర్వదించాలని కోరారు. అధిక శాతం ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కూటమి ప్రభుత్వాన్ని గౌరవించే ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి కూటమి అభ్యర్థి బడేటి చంటిని భారీ మెజారిటీతో గెలిపించాలని రెడ్డి అప్పల నాయుడు స్థానిక ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులతోపాటు ఏలూరు నగర జనసేన అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, అధికార ప్రతినిధి అల్లు సాయిచరణ్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, కోశాధికారి పైడి లక్ష్మణరావు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, జనసేన నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, నూకల సాయి ప్రసాద్, బోండా రాము నాయుడు, బుద్ధా నాగేశ్వరరావు, గొడవర్తి నవీన్, కురెళ్ళ భాస్కర్, సోషల్ సర్వీస్ మురళి, నిమ్మల శ్రీనివాసు, వీరమహిళలు కావూరి వాణిశ్రీ, కొసనం ప్రమీల, గాయత్రి, తుమ్మపాల ఉమా దుర్గ భారీ సంఖ్యలో జనసేన తెలుగుదేశం, బిజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఎస్.కె.డి.కె.వై ప్రైమరీ లీగ్ విజేతలకు బహుమతుల ప్రధానం

శతఘ్ని న్యూస్: బి హెచ్ ఈ ఎల్ గ్రౌండ్స్ లో జరిగిన శ్రీకృష్ణదేవరాయ కాపు యువసేన (ఎస్.కె.డి.కె.వై) వారు నిర్వహిస్తున్న ప్రైమరీ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో ముఖ్య అతిథిగా కూకట్ పల్లి నియోజక వర్గ జనసేన కంటెస్టెడ్ ఎంఎల్ఏ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ హాజరైనారు. ఈ కార్యక్రమంలో ప్రేమ కుమార్ ని ఎస్.కె.డి.కె.వై నిర్వాహకులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ప్రేమ కుమార్ మాట్లాడుతూ శాంతి మరియు సోదరభావం మరియు జాతి నిర్మాణంలో సామాజిక పరస్పర చర్యను సులభతరం చేయడంలో, మంచి శరీరాన్ని మరియు మంచి మనస్సును కాపాడుకోవడంలో మానవ వ్యక్తిత్వాన్ని రూపొందించడంలో క్రీడలు ఒక ముఖ్యమైన అంశం అని అన్నారు. అనంతరం క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్, వేముల మహేష్, పులగం సుబ్బు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు.




## కందుకూరు నియోజకవర్గంలో గెలిచేది టీడీపీ – గెలిపించేది జనసేన



శతఘ్ని న్యూస్: కందుకూరు: జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆశయాలు, జనసేన పార్టీ సిద్ధాంతాలు బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళే జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్ సూచనలు మేరకు కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు దేవళ్ళ భాస్కర్ రావు, ఇనకొల్లు శ్రీనివాసులు, గుడ్లూరు మండల జనసేన పార్టీ కార్యాలయంలో తమ పార్టీ శ్రేణులతో సమాలోచనలు జరిపారు. నియోజకవర్గస్థాయిలో విస్తృత పర్యటనలు జరిపి పలు మండలాల్లో భారీ చేరికలు తో పార్టీ బలోపేతం చేయడం జరిగింది. జనసేన శ్రేణుల్లో ఉత్సాహం చైతన్యం నింపి జోష్ పెంచడం జరిగింది. పలు మండలాల్లో జనసేన శ్రేణులతో ఆత్మీయ కలయికలు జరిపి స్థానిక టీడీపీ నాయకులను కూడా కలిసి కోఆర్డినేషన్ చేయడం జరిగింది. పలు ప్రాంతాల్లో వైకాపా వ్యతిరేక వర్గాలను స్థానిక టీడీపీ నాయకత్వంతో సమన్వయ పరిచే చర్యలు జనసేన తీసుకుంది. నివురుగప్పిన నిప్పులా జనసేన మద్దతుదారులు ప్రభుత్వ వ్యతిరేక ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నారు. 2019 ఎన్నికల జనసేన ఓటింగ్ కన్నా నేడు జనసేన ఓటింగ్ పదిరెట్లు పెరిగిన అంశం అందరికీ విదితమే. జనసేన ఓటు అంటే ఒక సామాజిక వర్గానికి పరిమితం చేసి తక్కువ అంచనా వేస్తున్న వారికి రేపటి ఎన్నికల్లో ఫలితాలే కీలకం. పొత్తు ధర్మం ప్రకారం జనసేన పార్టీ కూటమి ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలుపుతుంది అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. భాస్కర్ రావు గారి ఆద్వర్యంలో నియోజకవర్గంలో ప్రతి జనసేన మద్దతుదారులకు మెగా అభిమానులకు అధినేత పవన్ కల్యాణ్ గారి నిర్ణయాన్ని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు, లింగసముద్రం మండల అధ్యక్షుడు అంగులూరి నరసింహం, పట్టణ అధ్యక్షుడు బింకం నాగేంద్ర, ఉన్నం వెంకటేశ్వరరావు, ఉలవపాడు మండల జనసేన నాయకులు షేక్ మహబూబ్ బాషా, వక్కలగడ్డ మణికంఠ, పవన్ కుమార్, కేసారపు లక్ష్మణ్, కుంచాల యశ్వంత్ ,బాలచందర్ నాయుడు, సురేంద్ర నాయుడు, వలేటివారిపాలెం మండల జనసేన నాయకులు పసుపులేటి గురుబ్రహ్మం, బీరకాయల బ్రహ్మయ్య, బొడ్డు దేవదాసు, కందుకూరు మండల నాయకులు కొచ్చెర్ల గోవింద స్వామి, సలీం, గంధం రామ్ తేజ, శీలం విశ్వేశ్వరరావు, గుడ్లూరు మండల జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్, అన్నంగి చలపతి, అనిమిశెట్టి మాధవ రావు, ఆలా శివ, భైరవరపు రాజశేఖర్, షేక్ రహంతుల్లా, గౌడపేరు రమేష్, గౌడపేరు శివాజీ, గుండెమడుగుల భాస్కర్, పాటి మహేష్, సన్నిశెట్టి గిరి, సన్నిశెట్టి హరిబాబు, జాహ్నవి, కొనికి రాజేష్, మద్దెల సాయి దీపక్, కొట్టే పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.


## జగన్ రెడ్డి గురించి మాట్లాడకూడదా?: అనందరావు

శతఘ్ని న్యూస్: కోనసీమజిల్లా, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుపై శుక్రవారం క్యాంపు కార్యాలయంలో మీడియా సమావేశంలో విమర్శించారు. దానికి ఆనందరావు ప్రతి స్పందించారు. స్థాయి గురించి మాట్లాడుతున్నావు. అసలు నీ స్థాయి ఏమిటి?? ఎస్ కె బి ఆర్ కాలేజీ వద్ద నుంచి మాట్లాడితే రాజకీయాల్లో వచ్చేవరకు మీ స్థాయి నాకు తెలుసు. 40 ఎకరాలు లీజుకు తీసుకుని ఆక్వా సాగు చేసిన వ్యక్తే భారీ అవినీతి చేస్తే హైదరాబాద్ లో 500 కోట్ల ఫ్యాక్టరీ, భూములు ఎక్కడ నుంచి వచ్చాయి అంటూ అనందరావు అన్నారు. నీవు చంద్రబాబు గురించి మాట్లాడవచ్చు. నేను జగన్ రెడ్డి గురించి మాట్లాడకూడదా?? నీ గొప్ప ఏమిటి.. రేపు నేను గెలిస్తే నీవు ఎక్కడ అసెంబ్లీ కూర్చున్నావో అక్కడ కూర్చుంటా. నా స్థాయి కూడా అదే అని సమాధానం ఇచ్చారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 14 ఏప్రిల్ 2024




## కలిసికట్టుగా పని చేద్దాం- కూటమి జెండా ఎగరేద్దాం



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: బూత్ ఏజెంట్ల సమావేశంలో టిడిపి, జనసేన, బిజెపి మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు రాబోయే నెల రోజుల్లో కలిసికట్టుగా పనిచేసి కూటమి జెండా ఎగరవేద్దామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. తాడేపల్లిగూడెంలోని గొర్రెల సూరన్న కాంప్లెక్స్ లో శనివారం పట్టణంలోని 13 నుంచి 25 వార్డుల బూత్ ఇన్చార్జిల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ చిన్న పెద్ద బేసజాలు బేధాలు లేకుండా పార్టీల తారతమ్యం లేకుండా అంతా బాధ్యత వహించి పార్టీ గెలుపుకే పనిచేయాలని కోరారు. అవినీతి వైసీపీ పార్టీ నుంచి ఎన్నో ప్రలోభాలు, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నాలను మనం తిప్పి కొట్టాలని కోరారు. పూర్తి ఇన్చార్జిలకు అందరికీ స్వేచ్ఛనిస్తున్నామని కింద స్థాయి కేడర్ను అందర్నీ కలుపుకొని వెళ్లి పార్టీ విజయానికి బాటలు వెయ్యాలని కోరారు. టీడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ వలవల బాబ్జి మాట్లాడుతూ కూటమి అభ్యర్థులను గెలిపించడమే లక్ష్యంగా టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు బాధ్యత తీసుకోవాలని. ఒకరిపై ఒకరికి ఎలాంటి భేద భావాలు పెట్టుకోకుండా నెల రోజులు ఒక యుద్ధంలో పనిచేయాలని దానికి తాను సైన్యాధ్యక్షుడిగా ఉంటానని పేర్కొన్నారు. బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన పథకాలను రాష్ట్రంలో జగన్ బొమ్మ వేసి వారు ప్రచారం చేసుకుంటున్నారని వాటిని ప్రజలకు అర్థమయ్యే విధంగా కార్యకర్తలు నాయకులు ప్రజల వద్దకు తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు బూత్ ఇన్చార్జిలు హాజరయ్యారు.

## రాష్ట్రంలో వైసీపీ ఖాళీ: బొలిశెట్టి



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: రాబోయే పది రోజుల్లో రాష్ట్రంలో వైసిపి మొత్తం ఖాళీ అవుతుందని కూటమిలోకి వైసీపీ నాయకుల చేరిక వెల్లువ ఎత్తిందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెటపాడు మండలం మేనవల్లూరులో జయహో బీసీ సదస్సులో ఆయన మాట్లాడారు. బీసీలకు, ఎస్సీలకు, మైనార్టీలకు కేటాయించాల్సిన నిధులను పక్కదారి పట్టించి ఆ వర్గాలను చిన్నచూపు చూసిన జగన్ ఇప్పుడు నా బీసీలు నా ఎస్సీలు అని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే గతంలో ఉన్న కార్పొరేషన్లన్నింటికీ నిధులు వెచ్చింది వారికి ఆర్థిక పరిపుష్టి అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేజర్ ఇన్చార్జ్ వలవల బాబ్జి, బిజెపి నియోజకవర్గ కన్వీనర్ ఈతకోట తాతాజీ, టిడిపి బిజెపి జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా హాజరయ్యారు.

## చేతివృత్తుల వారికి అండగా ఉంటా!



శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: ప్రస్తుతం రెడీమేడ్ వ్యాపారాలు రాజ్యమేలుతున్న తరుణంలో చేతివృత్తుల వారికి ఆదరణ కరువైందని తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే వారికి ప్రత్యామ్నాయ మార్గాలు చూపిస్తామని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ హామీ ఇచ్చారు. తాడేపల్లిగూడెంలోని బొలిశెట్టి నివాసం వద్ద శనివారం టైలరింగ్ యూనియన్ సభ్యులు బొలిశెట్టిని మర్యాదపూర్వకంగా కలిసి బొలిశెట్టికి పుష్ప గుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో టైలరింగ్ వృత్తిదారులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టైలరింగ్ అసోసియేషన్ నాయకులు సభ్యులు పాల్గొన్నారు.


## ప్రజలు ఓటు బటన్ నొక్కి జగన్ ని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారు



శతఘ్ని న్యూస్: అనంతపురం అర్బన్ ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గుపాటి వెంకట ప్రసాద్ కు మద్దతుగా శనివారం జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత దగ్గుపాటి సతీమణి శ్రీలక్ష్మి ప్రచారం నిర్వహించి ఇంటింటికి తిరుగుతూ ఉమ్మడి మేనిఫెస్టోను వివరిస్తూ ఓటుని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అభివృద్ధికి దూరంచేసి బటన్లు నొక్కడమే అభివృద్ధి అనుకుంటున్నాడని ఈ విధానం వల్ల రాష్ట్రంలో ప్రతి వస్తువు ధర పెరిగి రాష్ట్రంలో ద్రవ్యోల్బణ పరిస్థితులు ఏర్పడి మధ్యతరగతి ప్రజలు బ్రతుకులు వెళ్ళదీసేదే చాలా కష్టంగా ఉందని, అది కాకుండా జగన్ రెడ్డి నొక్కే బటన్ డబ్బులు సరైన పద్ధతిలో లబ్ధిదారులకు పడడం లేదని, నియోజక వర్గ మహిళలు ప్రతి ఒక్కరూ నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బంది పడుతున్నారనీ దీనికి తోడు జగన్ పరిపాలన నియంత పోకడలకు పోయి ఎమ్మెల్యే లను రోబోలుగా తయారు చేసి నియోజక వర్గాల అభివృద్ధిని క్షీణింప చేశాడని దీనివల్ల ఏ డివిజన్, పంచాయితీలలోకి వెళ్లిన ప్రజలు తీవ్ర మౌలిక సదుపాయాల కొరతతో అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేస్తు స్థానిక డివిజన్ లో మురుగు కాలువలు, మంచినీటి సమస్య ఎక్కువగా ఉందని సంక్షేమం, అభివృద్ధి సమపాలనలో జరగాలంటే జనసేన టిడిపి పార్టీలకు ఓటు వేసి ప్రభుత్వ స్థాపనకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమహిళలు, జనసేన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ డైరెక్టర్ చింతా భాస్కర్, ముత్యాల రంగా రఘునాథ్, జనసేన నగర కమిటీ సభ్యులు విశ్వనాథ్, పెండ్యాల చక్రపాణి, అంజి, శ్రీనివాస్, తలారి మహేంద్ర, అనిల్, శ్రీనాథ్, షబానా, అంకె చలపతి, రాఘవేంద్ర, వీరమహిళలు గురు లక్ష్మి, సరోజమ్మ, గాయత్రి తదితరులు పాల్గొనడం జరిగింది.

## నిస్వార్థ ప్రజా సేవకులు వైసీపీలో ఉండలేరు

శతఘ్ని న్యూస్: తాడేపల్లిగూడెం: నిస్వార్ధంగా ప్రజాసేవ చేద్దామని రాజకీయాల్లోకి వచ్చిన ఎవరైనా జగన్ కుట్రల పార్టీలో ఉండలేరని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. తాడేపల్లిగూడెంలోని బొలిశెట్టి నివాసం వద్ద తాడేపల్లిగూడెం వైయస్సార్ పార్టీ 6 వార్డ్ ఇంచార్జ్ ముద్దుల నాగ వెంకటప్రసాద్ ను బొలిశెట్టి పార్టీ కండువా వేసి జనసేనలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతతో పనిచేసిన ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే పట్టించుకోలేదని తాడేపల్లిగూడెం పట్టణాన్ని ఏ అభివృద్ధి కార్యక్రమం చేయలేదని పవన్ కళ్యాణ్ నిస్వార్ధ ప్రజాసేవకు, ఆయన విధానాలకు ఆకర్షితులై జనసేనలోకి రావడం అభినందించాల్సిన విషయం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్, అతని వెంట నడిచే నాయకులు అంతా కుటిల రాజకీయాలకు పాల్పడుతూ ప్రజలను నమ్మించి మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. జగన్ పాలనలో అన్ని వర్గాలు కుదేలైపోయాయని ప్రజలకు 10 రూపాయలు ఇచ్చి వంద రూపాయలు లాక్కుంటున్నారని పేర్కొన్నారు. కానీ తాను ఇచ్చేవి మాత్రం చెప్పుకుంటూ దోచేవి లాక్కునేవి చెప్పడం లేదన్నారు. ప్రజలు వాటిని గుర్తించి వైసీపీని భూస్థాపితం చేసేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి 6 వార్డ్ ఇంచార్జ్ మద్దుల నాగ వెంకట ప్రసాద్ తోపాటు గొర్ల దుర్గారావు, వేగిరాజు రామచంద్ర రాజు, ఆది కొండలరావు, నారిన ఏడుకొండలు, సోమశేఖర వర్మ, తదితరులు పార్టీలో చేరారు.







## పంతం నానాజీ సమక్షంలో జనసేనలో చేరిన వైసీపీ సీనియర్ నాయకులు



శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో సర్పవరం గ్రామానికీ చెందిన వైసీపీ ముఖ్యులు, పెద్దలు, మాజీ బ్రహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ దినవాయి పేర్రాజు (పేరు బాబు) మరియు మాజీ డి సీ ఎం ఎస్ వైస్ చైర్మన్ మానేపల్లి బాబ్జీ వారి అనుచర గణంతో ఆ పార్టీకి రాజీనామాలు చేసి కాకినాడ రూరల్ నియోజకవర్గ జనసేన, టీడీపి & బీజేపీ పార్టీల ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) సమక్షంలో జనసేన పార్టీలో చేరారు. వారందరికీ నానాజీ జనసేన పార్టీ కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ జగన్ ప్రభుత్వంలో కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు లేకుండా వారిని అగౌరవ పరిచారు. వారు వారి సమాజిక వర్గాలకు ఎటువంటి సహాయ సహకారాలు అందించడంలో విఫలమయ్యారని తెలిపారు. పేరుకే కార్పొరేషన్ చెర్మన్లను నియమించారని మండిపడ్డారు.

## కారవాక గ్రామంలో టిడిపి, జనసేన, బిజెపిల ఉమ్మడి ప్రచారం

శతఘ్ని న్యూస్: మామిడికుదురు మండలం, కారవాక గ్రామంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీలు బలపరిచిన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి దేవ వరప్రసాద్ మరియు అమలాపురం పార్లమెంటరీ ఎంపీ అభ్యర్థి గంటి హరీష్ మాధుర్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా జనసేన, టీడీపి, బీజేపీ మండల అధ్యక్షులు మొల్లెటి శ్రీనివాస్, దొడ్డ జయరామ్ అధ్వర్యంలో సమావేశంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలతో మాట్లాడుతూ ప్రజా సమస్యలు చిరకాల వాంఛ ఎన్నో ఏళ్లుగా పూర్తి కాని బ్రిడ్జి నిర్మాణం, బీసీ డిక్లరేషన్ గురించి, అగ్నికులక్షత్రియ సామాజిక వర్గం పడుతున్న ఇబ్బందులు, సొసైటి భూములుపై హక్కులు, ప్రజా సమస్యలు త్రాగు నీరు, డ్రైనేజ్ సమస్య, కరెంటు రోడ్లు, సమస్య, తదితర సమస్యలు తెలుసుకుని. మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ సమస్యలు తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇస్తూ ఎమ్మెల్యే అభ్యర్థికి గాజు గ్లాసు ఎంపీ అభ్యర్థికి సైకిల్ గుర్తుపై తమ అమూల్య మైన ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని ఉమ్మడి అభ్యర్థి దేవ వరప్రసాద్ కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన, టీడీపి, బీజేపీ పార్టీల రాష్ట్ర జిల్లా మండల గ్రామ స్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## జనసేన నాయకుడు రిషికేష్ కుటుంబానికి అళహరి సుధాకర్ ఆర్ధిక సహాయం



శతఘ్ని న్యూస్: కావలి: జనసేన కావలి అధికార ప్రతినిధి రిషికేశ్ తండ్రి డాక్టర్ మన్నేపల్లి హరిప్రసాద్ కి ఇటీవలె బ్రెయిన్ లో బ్లడ్ స్క్లాట్ అయి నెల్లూరు హాస్పటల్ లో చికిత్స చేయించి, శనివారం కావలి వారి ఇంటికి తీసుకువచ్చారు. విషయం తెలుసుకున్న కావలి నియోజక వర్గ ఇంచార్జి అళహరి సుధాకర్ జనసేన నాయకులు, కార్యకర్తలతో వెళ్లి వారి ఆరోగ్య విషయమై విచారించి వారు త్వరగా కోలుకోవాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా రిశికేష్ మాట్లాడుతూ మా నాన్నకి ఒక్కసారిగా నడవడానికి ఇబ్బంది అనిపిస్తే వెంటనే నెల్లూరు హాస్పటల్ కు తీసుకొని వెళితే అన్ని పరీక్షలు చేసి మెదడులో రక్తం బ్లాక్ అయిందని వెంటనే 50వేల రూపాయల ఇంజక్షన్ వెయ్యాలని చెప్పగా మా ఇంచార్జి గారు సహృదయముతో స్పందించి 50వేల రూపాయలు వెంటనే పఒపడం జరిగింది, వారు చేసిన సహాయం మాకు ఎంతో ధైర్యాన్ని ఇస్తుంది నేను మా కుటుంబ సభ్యుల తరుపున వారికి కృతజ్ఞతలు తెలుపు కుంటున్నాము అని, మా నాన్నకు కుడి కాలు, చెయ్ సరిగా పనిచేయని కారణంగా ఫిసియోతెరిపీ చేయిస్తే త్వరగా కోలుకుంటారు అని డాక్టర్లు చెప్పడం జరిగిందని తెలిపాడు. జనసేన నాయకులు ఆలా శ్రీనాథ్, గుడిపల్లి వెంకయ్య, బెల్లంకొండ మస్తాన్, ఐ టీ బాలు, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టి.సుండుపల్లె మండలంలో జనసేన, బీజేపీ, టిడిపిల ఉమ్మడి ప్రచారం




శతఘ్ని న్యూస్: రాజంపేట నియోజకవర్గం: టి.సుండుపల్లె మండలం, మాచిరెడ్డిగారిపల్లె గ్రామ పంచాయతీలో పాలెంగడ్డ బిడికి, రెడ్డివారిపల్లె, బండి మాలపల్లె, తొగురుపల్లి, మాచిరెడ్డి గారిపల్లె, వాయలొడ్డు బిడీకి, చిన్న బిడికి, వంకవార బిడికి తదితర గ్రామాలో.. రాజంపేట జనసేన, బీజేపీ, టిడిపి అసెంబ్లీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం సోదరుడు టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు మరియు రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్ బాబు, టీడీపీ మండల అధ్యక్షులు కలే రెడ్డప్ప, రాజంపేట అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు వెంకటరామరాజు హాజరై రాజంపేట ఎన్ డి ఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ సుగవాసి బాలసుబ్రమణ్యం గారికి తమ సంపూర్ణ మద్దతు ఇచ్చి రాబోయే ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నేతలు, మాజీ ప్రజాప్రతినిధులు, పలువురు తెలుగుదేశం, జనసేన, బీజేపీ, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు వివిధ రకాల పదాదికారులు, స్థానికులు, పలు గ్రామలవారు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నవాబు పేట కాలనీలో ప్రజా సంకల్ప యాత్ర



శతఘ్ని న్యూస్: ఏలూరు: ఐదేళ్ళ పాటూ అరాచకాలు, విధ్వంసాలతో రాష్ట్రంలో రాక్షస పాలన సాగించిన వైసిపి ఈ ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోవడం ఖాయమని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి, జనసేన, బీజేపి కూటమి ఉమ్మడి అభ్యర్థి బడేటి చంటి ధీమా వ్యక్తం చేశారు.. ఏలూరు నియోజకవర్గం 3వ డివిజన్ పరిధిలోని నవాబు పేట కాలనీలో ఆయన ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు మరియు మాజీ ఊడ చైర్మెన్ మధ్యాహ్నపు బలరాం తో కలిసి సంకల్పయాత్రను నిర్వహించారు.. జనసేన ఇన్‌ఛార్జ్ రెడ్డి అప్పలనాయుడు, టిడిపి నాయకులు మధ్యాహ్నపు బలరాంతో కలిసి సంకల్పయాత్రలో పాల్గొన్న బడేటి చంటి ప్రతి ఇంటికి వెళ్ళి, ప్రజలను కలుసుకుని, ఈ ఎన్నికల్లో కూటమి ఎందుకు విజయం సాధించాలో వివరించారు.. కూటమి అధికారంలోకి వస్తే అమలు చేసే సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ, కరపత్రాలను పంపిణీ చేశారు..ఈ సంకల్ప యాత్రలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులతో పాటు ఏలూరు నియోజకవర్గ జనసేన నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు నిమ్మల జ్యోతి కుమార్, అధికార ప్రతినిధి అల్లు సాయి చరణ్, కార్యదర్శులు కందుకూరి ఈశ్వరరావు, బొత్స మధు, ఎట్రించి ధర్మేంద్ర, కోశాధికారి పైడి లక్ష్మణరావు, మీడియా ఇంచార్జ్ జనసేన రవి, వీరమహిళలు కావూరి వాణిశ్రీ, కొసనం ప్రమీల, గాయత్రి, తుమ్మపాల ఉమా దుర్గ, గుదే నాగమణి, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, నూకల సాయి ప్రసాద్, బోండా రాము నాయుడు, బుద్ధా నాగేశ్వరరావు, గొడవర్తి నవీన్, కురెళ్ళ భాస్కర్, సోషల్ సర్వీస్ మురళి, నిమ్మల శ్రీనివాసు భారీ సంఖ్యలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం




ఆదివారం, 14 ఏప్రిల్ 2024

## వాలంటీర్లచే బలవంతంగా రాజీనామాలు చేయించడానికి ప్రయత్నించవద్దు



శతఘ్ని న్యూస్: నెల్లూరు సిటీ వైఎస్ఆర్సిపి నాయకులు పీఎంఆర్ హైస్కూల్ నందు వాలంటీర్ల సమావేశం ఏర్పరిచి, రాజీనామా చేసి తమతో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రతి ఇంట్లో అనుభవిస్తున్న సంక్షేమ పథకాలను చూపిస్తూ ఎలక్షన్ కాన్వాస్ చేయాలని బలవంత పెడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుల్ని జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తూ, ఎన్నికల కమిషన్ సూచనలని బేఖాతరు చేస్తున్న వైఎస్సార్సీపీ నాయకులు సిగ్గుపడాలి.. వాలంటీర్లను బలవంతంగా సమావేశానికి పిలిపించి రాజీనామా చేసి తమతో ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని చెప్పడం సబబు కాదు. ఉద్యోగ అవకాశాల్లో కల్పించడంలో విఫలమైన వైఎస్ఆర్సిపి ప్రభుత్వం గౌరవ వేతనం పేరుతో 5000 రూపాయలు అంటే రోజుకు దాబదాపు 150 మాత్రమే చెల్లించి ప్రజలకు సేవ చేయాలనుకునే వాలంటీర్లని ఈ విధంగా ఒత్తిడి తీసుకోవడం మంచిది కాదు. వాలంటీర్లు అందరికి కూడా ఇదే విన్నపం... మీ ఐదు సంవత్సరాల ఎక్స్పీరియన్స్ ని కోల్పోకండి.. రానున్న ప్రజా ప్రభుత్వంలో మీ సేవ చేస్తున్న మీ గౌరవ వేతనాలు ₹10000 కి పెంచబోతున్నాయని... ఎవరు తొందరపడి రాజీనామాలు చేయొద్దు. రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపి అధికారంలోకి రాదు వారి బెదిరింపులకు లొంగద్దని తెలిపారు. బలవంతంగారాజీనామాలు చేయించి వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నారని ప్రకటనలుచుకుంటున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎన్నికల కమిషన్ సూచనలు బేకార్లు చేస్తుందని తెలుసుకోవాలి. వాలంటీర్లు వాళ్లకి ఇష్టం లేకపోయినా కూడా వీరి బలవంతానికి లోబడి రాజీనామాలు చేయాల్సి వస్తుంది. ఎక్కడైనా ఏ విధంగా సమావేశాలు వైఎస్సార్సీపి నాయకులు ఏర్పాటు చేసిన వాలంటీర్లు వెల్లనాల్సిన అవసరం లేదు. మరోసారి ఈ విధమైన సమావేశాలు ఏర్పరిస్తే పోలీసు వ్యవస్థతో వచ్చి వైఎస్సార్సీపి నాయకుల్ని నాయకులకి శిక్షలు అమలు అయ్యేవరకు కూడా జనసేన పోరాడుతుంది. ఈ విధంగా వెట్టి చాకిరి చేయిస్తున్న వైఎస్ఆర్సిపి ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన పరిస్థితి ప్రజలకు ఉంది ఈ రాక్షస ప్రభుత్వాన్ని తరిమికొట్టాల్సిందిగా జనసేన పార్టీ తరపున పిలుపునిస్తున్నానని గునుకుల కిషోర్ తెలిపారు.

## అనంతపురం జిల్లాలో నియోజకవర్గ పర్యటనలు ప్రారంభించిన చిలకం మధుసూదన్ రెడ్డి




శతఘ్ని న్యూస్:కళ్యాణదుర్గం: ఉమ్మడి అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గం టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబుని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చిలకం మధుసూదన రెడ్డి కలిసి వారికి అభినందనలు తెలియజేసి, తప్పకుండా మీ విజయానికి కృషి చేస్తామని ఆయనకి భరోసా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా జనసేన పార్టీ మండల కన్వీనర్లతో మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలతో మీటింగ్ ఏర్పాటు చేసుకొని, మిత్రపక్ష అభ్యర్థిని ఏ విధంగా గెలిపించుకోవాలి అనే విషయాలపై చర్చించి, వారికి దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పవన్ కుమార్, కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బాల్యం రాజేష్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శులు లక్ష్మీ నరసయ్య, మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, నాయకులు, వీరమహిళలు, జనసైనికులు పాల్గొన్నారు.

## చీప్ లిక్కర్ తయారీ సంస్థలన్నీ జగన్ రెడ్డి బినామీలవే




శతఘ్ని న్యూస్: గజపతినగరం: జనసేన పార్టీ విజయనగరం జిల్లా సీనియర్ నాయకులు డా.రవికుమార్ మిడతాన పార్టీ కార్యాలయంలో పత్రికా సమావేశం ఏర్పటుచేశారు. డా. రవికుమార్ మిడతాన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ & వై.ఎస్. జగన్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మద్యం కుంభకోణంపై విచారణ జరిపితే దేశంలో అతిపెద్ద కుంభకోణంగా అవతరిస్తుందని, మద్యపాన నిషేధం అంటూ ఊదరగొట్టి చివరికి మద్యమే ప్రధాన ఆదాయ వనరుగా మార్చుకొని, నాసిరకం మద్యాన్ని పేదలకు అధిక ధరలకు అమ్ముతూ వారి రక్తం మాంసాలతో ఖజానా నింపుకొని, నగదు రహిత లావాదేవీలను అనుమతించకుండా అధిక ధరలకు అమ్మిన సొమ్మును ఎన్నికలకు ట్రక్కుల్లో నియోజకవర్గాలకు తరలించివేశారు. అమ్మకాలకు సంబంధించిన సమాచారాన్ని కంప్యూటర్ లనుండి తొలగించివేస్తున్నారు, అయినా మదర్ బోర్డులో నిక్షిప్తం అయివుంటుంది కావున అక్రమార్కులు తప్పించుకోలేరు, తొందర్లోనే మద్యం పాలసీ కుట్రపై మద్యం మాఫియా అక్రమాలపై దర్యాప్తు జరిగే అవకాశాలు ఉన్నాయి, ఢిల్లీ ముఖ్యమంత్రిలాగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కూడా మద్యం కుట్రకు మూల్యం చెల్లించుకోక తప్పదు, జైలుకు వెళ్లక తప్పదు, “జే” బ్రాండ్ చీప్ లిక్కర్ తయారీ సంస్థలన్నీ జగన్మోహన్ రెడ్డి బినామీలవే. ఎన్నికల్లో మద్యాన్ని పంచేందుకు వైసీపీ నేతలు అక్రమంగా దాచిఉంచారు. మద్యపాన నిషేధమని చెప్పి ఏటా వేలకోట్ల ఆదాయం పెంచుకుని డి-అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయకుండా మహిళల మంగళ సూత్రాలు తెంచేసిన దుర్మార్గమైన, నీచమైన పాలనకు మహిళలే చరమగీతం పాడుతారు, ప్రమాదకరమైన “జే” బ్రాండ్ మద్యం వలన చిద్రమైన కుటుంబాల శోకాలు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి శాపాలు కాబోతున్నాయి అని తెలిపారు.

## ప్రజాగళం సభను విజయవంతం చేద్దాం: ప్రమీలా ఓరుగంటి



శతఘ్ని న్యూస్: ఆత్మకూరు: మర్రిపాడు మండల కేంద్రంలో జరుగు తెలుగుదేశం పార్టీ ప్రజాగళం సభను జనసేన పార్టీ అధినేత అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పిలుపు మేరకు విజయవంతం చేద్దాం అని మర్రిపాడుమండల జనసేన పార్టీ అధ్యక్షురాలు ప్రమీల ఓరుగంటి తెలిపారు. శనివారం ఆమె మీడియా ముఖంగా మాట్లాడుతూ ఏప్రిల్ 15,2024, సోమవారం, సాయంత్రం 4.00 గంటలకు మర్రిపాడు మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీ ఆత్మకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరియు తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రజాగళం సభను ఏర్పాటు చెయ్యడం జరిగింది. ముందుగా మర్రిపాడు వెల్కమ్ ఫ్యామిలీ డాబా నుండి ర్యాలీగా వెళ్లి ఏపిలగుంట రోడ్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజాగళం సభలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి పెద్దలు మాజీ మంత్రి వర్యులు, ఆత్మకూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం. రామనారాయణ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి వేమిరెడ్డి.ప్రభాకర్ రెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్య నాయుడు, మాజీ ఎమ్మెల్యే బొల్లినేని కృష్ణయ్య, మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, గుటూరు మురళి కన్నబాబు మరియు జనసేన, బీజేపీ పెద్దలు పాల్గొంటున్నారు. ఈ కార్యక్రమనికి జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మెగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రజాగళం సభను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నామని ప్రమీల ఓరుగంటి తెలిపారు.

## గోపాలపురం మండలంలో టిడిపి, జనసేన, బిజెపిల ఇంటింటి ప్రచారం



శతఘ్ని న్యూస్: గోపాలపురం మండలం, తొక్కిరెడ్డిగూడెం, గుడ్డిగూడెం గ్రామాల్లో ఉమ్మడి అభ్యర్థి మద్దిపాటి వెంకటరాజు చేపట్టిన ఇంటింటి ప్రచార కార్యక్రమం జరిగింది. గుడ్డిగూడెం మరియు తొక్కిరెడ్డిగూడెం ఇరు గ్రామ ప్రజల దగ్గర నుంచి మంచి విశ్లేషణ స్పందన వచ్చింది. వెంకటరాజుకు పొత్తు సిద్ధాంతం ప్రకారం సువర్ణరాజు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం మండలం ఉపాధ్యక్షులు పోసిన గణపతి, భీమోలు గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు ఉమా, కొవ్వూరుపాడు గ్రామ అధ్యక్షులు ప్రగడ రాంబాబు, హుక్కుంపేట గ్రామ అధ్యక్షులు గేరా ఫణి, టీడీపీ మండల అధ్యక్షులు రొంగ సత్యనారాయణ మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రేణులు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 14 ఏప్రిల్ 2024




## నరసాపురం 5,6 వార్డులలో మన కోసం మన నాయకర్




శతఘ్ని న్యూస్: నరసాపురం పట్టణం 05, 06 వార్డులలో మన కోసం మన నాయకర్ కార్యక్రమం నిర్వహించిన టీడీపీ, బీజేపీ పార్టీలు బలపరిచిన నరసాపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మిడి నాయకర్ మరియు వారి కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, బొమ్మిడి సునీత, బొమ్మిడి వైశాలి, బొమ్మిడి శ్రేయ, ఇలపకుర్తి సూర్య ప్రకాష్, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, బొమ్మిడి కృష్ణమూర్తి, పోలిశెట్టి సాంబ, కొల్లు పెద్దిరాజు, తోట అరుణ, అంబటి అరుణ, పోలిశెట్టి నళిని, బెల్లంకొండ నాయుడు, కూనపరెడ్డి రామకృష్ణ, శంకు తుమ్మ, గంధం ఆదిత్య, వలవల మోహన్ రాజేష్, అడబాల రాజశేఖర్, అంబటి హరి, చింటూ, రామవరపు శ్రీరామ్, సత్య కృష్ణ, అంబటి ఉమ, మల్లాడి మూర్తి, గుడాల నాని, గుడాల సునీత, చెల్లబోయిన కనక దుర్గ, గునిశెట్టి శ్రీనివాస్, మోచెర్ల సత్య కృష్ణ, మోచెర్ల శిరీష కుమారి, సోమిసెట్టి సత్య భరత్, మునికోటి వేంకటేశ్వర రావు, కొప్పార్తి వెంకట్, రవి కిరణ్ మరియు నియోజకవర్గ జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీరమహిళలు పాల్గొన్నారు.

## టిడిపి అభ్యర్థి ఆనందరావు ప్రచారంలో జనసేన నేతలు

శతఘ్ని న్యూస్: కోనసీమ జిల్లా, అమలాపురం నియోజకవర్గ కూటమి తెలుగు దేశం అసెంబ్లీ అభ్యర్థి అయితా బత్తుల అనందరావు అమలాపురం రూరల్ ఏ. వేమవరం, వేమవరపు పాడు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారంలో కర పత్రాలు పంచి పెట్టి, తెలుగు దేశానికీ ఓటు వేయాలని కోరారు. తెలుగు దేశం నాయకులు అధికారి జయ లక్ష్మి, పెచ్చేట్టి విజయలక్ష్మి, రాష్ట్ర తెలుగు దేశం వాణిజ్య విభాగంఅధికార ప్రతినిధి కర్రి రామస్వామి (దత్తుడు), జనసేన ఎమ్ పి టీసి మోటూరి కనక దుర్గ, జనసేన నాయకులు లింగోలు పండు, మోటూరి వెంకటేశ్వరావు పాల్గొన్నారు.



## నాగబాబుని కలిసిన జనసేన నాయకులు




శతఘ్ని న్యూస్: ఐరాల మండలం, తిరుపతికి విచ్చేసిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన రాయలసీమ జోన్ వన్ ఎలక్షన్ క్యాంపింగ్ కమిటీ మెంబర్ పూల ప్రభాకర్, చిత్తూరు ఉమ్మడి జిల్లా కార్యదర్శి ఏపీ శివయ్య, పూల హరి, కలిసి దుశ్యాలవతో సన్మానించారు అనంతరం నాగబాబు వీరిని ఆప్యాయంగా పలకరించి రామన్న ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థులని అఖండ విజయంతో గెలిపించాలని పలు విషయాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## దొంగ ఓట్లను తొలగించండి!



శతఘ్ని న్యూస్: తిరుపతిలో విచ్చలవిడిగా నమోదవుతున్న దొంగ ఓట్ల ప్రక్రియను ఖండిస్తూ.. జనసేన, టీడీపీ, బీజేపీ ఉమ్మడి నాయకులు జిల్లా అడిషనల్ ఎస్పికి, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కి తిరుపతిలో అక్రమంగా 40,000 దొంగ ఓట్లను తొలగించమని వినతి పత్రం అందచేసిన జనసేన రాష్ట్ర పీఏసీ సభ్యులు, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డా. పసుపులేటి హరిప్రసాద్, తిరుపతి నియోజకవర్గ కిరణ్ రాయల్, టీడీపీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి భాను ప్రకాష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జనసేన నుంచి జేఎంసీ శివ, జిల్లా కార్యదర్శి ఆనంద్, బాటసారి, బీజేపీ నాయకులు సామంచి శ్రీనివాసులు, అజయ్ కుమార్ జనసేన నాయకులు, నగర కమిటీ సభ్యులు కిరణ్ కుమార్, రుద్ర కిషోర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

